మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం
27 సెప్టెంబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం.





**- సమాజంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయం.**

**- చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలలో పాల్గొన్ని, ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** సమాజంలోని అసమానతలకు ఎదురొడ్డి, వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం ఖమ్మం, వైరా రోడ్డులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస మాట్లాడుతూ.. సామాజిక అసమానతలను ప్రశ్నిస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని తెలిపారు. జమీందారుల పాలనలో కొనసాగిన వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. చాకలి ఐలమ్మ సామాజిక సేవకురాలిగా, భూ పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె పోరాట పటిమ, ధైర్యసాహసాలు మహిళా శక్తికి ప్రతీకగా నిలిచాయని, నేటి తరానికి కూడా ఆమె జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. సమాజ హితం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను, వారి సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని చాటి చెప్పారని కలెక్టర్ అన్నారు. ఆమె ఆశయాలు, పోరాట విలువలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘ నాయకులు తుపాకుల ఎలగొండ స్వామి, జక్కుల వెంకట రమణ, కొత్తకొండ శ్రీలక్ష్మి, తమ్మారపు బ్రహ్మయ్య, సట్టు వెంకటేశ్వర్లు, తెనాలి వీరబాబు, మాచర్ల వేలాద్రి, పగిడల కృష్ణవేణి, కణతాల నరసింహారావు, హరిప్రసాద్, వట్టికోట అప్పారావు, వల్లపు సోమరాజు, అమరగాని వెంకటేశ్వర్లు, లింగబోయిన పుల్లారావు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, బిసి కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ లో ఘనంగా ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





**ఖమ్మం సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం లో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969లో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రారంభించబడిందని తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్షమని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే. కవిత మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామకుమార స్వామి మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారంలో చురుకుగా భాగస్వాములు కావాలని సూచించారు. నాట్ మీ, బట్ యూ అనే ఎన్ఎస్ఎస్ నినాదానికి అనుగుణంగా సేవా కార్యక్రమాలను కొనసాగించాలని అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను క్లీన్ అండ్ గ్రీన్, మొక్కలు నాటడం, ర్యాలీలు, మోటివేషన్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ప్రముఖ వ్యక్తుల జయంతి, వర్ధంతి ఉత్సవాలు, షీ టీం ప్రోగ్రామ్స్, డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, రోడ్ సేఫ్టీ లాంటి వివిధ కార్యక్రమాలను విద్యార్థులకు ప్రదర్శించారు. జంతు శాస్త్ర ఆచార్యులు డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సావిత్రి, సూర్యలక్ష్మి, హర్ష, హేమలత, అశోక్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే మా ప్రభుత్వం పై కుట్రలు.

**- అక్రమ కట్టడాల కూల్చివేతలతో మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదు.**

**- అట్రాసిటీ కేసు విచారణకు పోలీసులకు పూర్తిగా సహకరిస్తాం.**

**- తప్పుడు ఆరోపణలతో మా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.**

**సర్పంచ్ షేక్ సిద్దిక్.**




**ఖమ్మం సెప్టెంబరు 26 మీ వార్త ప్రతినిధి:** తమ ప్రజాపాలన ప్రభుత్వంలో అభివృద్ధిని చూసి ఓడవలేకనే కొందరు కుట్ర పన్నుతున్నారని ఆ కుట్రలో భాగంగానే కొందరు తమప్ప కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు పన్నాగం పన్నుతూ ఇబ్బందుల గురిచేయాలని చూస్తున్నారని పువ్వాడ ఉదయ నగర్ గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ ఆరోపించారు. ఖమ్మం పరిధిలోని పువ్వాడ ఉదయ్ నగర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేతల విషయంలో తనకు గానీ, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీకి గానీ, తన అనుచరులకు గానీ ఎలాంటి సంబంధం లేదని సర్పంచ్ షేక్ సిద్దిక్ స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి తనపై వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. అట్రాసిటీకి సంబంధించిన అంశంలో పోలీసులు ఏ విచారణకు పిలిచినా తాను పూర్తిగా సహకరిస్తానని సిద్దిక్ తెలిపారు. చట్టంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో ప్రజల పిలుపు మేరకు తాను హాజరయ్యా నని సిద్దిక్ తెలిపారు. ఉత్సవాల్లో కొంతమంది డ్యాన్స్ చేస్తూ కత్తి లేదా డూప్లికేట్ కత్తి వంటి వస్తువును చేతబట్టి డ్యాన్స్ చేసినట్లు తన దృష్టికి వచ్చిందని, అయితే ఆ ఘటనతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై పోలీసులు చేపట్టే విచారణలో అసలు నిజానిజాలు తేలుతాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు గ్రామ పంచాయతీ పరిధిలో తాను చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ చర్యలను చూసి ఓర్వలేని కొంతమంది తనపై, తన పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని సర్పంచ్ షేక్ సిద్దిక్ ఆరోపించారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. తనపై గానీ, తన పార్టీపై గానీ నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను వెంటనే మానుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి ప్రయత్నాలు కొనసాగితే చట్టపరమైన మార్గాలను ఆశ్రయించి చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సిద్దిక్ హెచ్చరించారు. పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తామని, విచారణ అనంతరం వాస్తవాలు ప్రజలకు స్పష్టమవుతాయని సర్పంచ్ షేక్ సిద్దిక్ పేర్కొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి.



**ఖమ్మం సెప్టెంబర్ 27 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం నగరంలో చాకలి ఐలమ్మ 131 జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి హడ్ హక్ కమిటీ సభ్యులు కేతనేని హరిష్ చంద్ర, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేతినేని హరీష్, మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని, ప్రపంచానికి చాటి చెప్పిన వీరనారీ అని. నైజాం కాలంలో భూస్వాములు, రజాకార్ల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన మొట్టమొదటి స్త్రీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల కోటేశ్వరరావు, పరిటాల నాగార్జున, నామ ఉపేందర్, కొండబాల అశోక్, తాళ్లూరి నారాయణ, దామల శివ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ ఐశ్వర్య గణపతి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నప్రసాదం.





**చర్ల సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెగడ గ్రామంలోని శ్రీశ్రీ ఐశ్వర్య గణపతి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు, దాతల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. అనంతరం భక్తులకు, గ్రామస్తులకు మహా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, ఆలయ భక్తులు, పెద్దలు, దాతలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.
శ్రీశ్రీ ఐశ్వర్య గణపతి కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం, దాతల ఆర్థిక సహకారం, భక్తుల భాగస్వామ్యంతో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. భవిష్యత్తులో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. మహా అన్నప్రసాద కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తి, సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామస్తులు, దాతలు, భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## తేగడలో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర ఆలయంలో ఘనంగా కుంకుమ పూజ.



**చర్ల సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలోని శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల ఆధ్యాత్మిక వాతావరణం నడుమ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.
ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమ పూజలో మహిళలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. గ్రామంలోని పెద్దలు, యువత, పిల్లలు సైతం ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామస్తులు, దాతలు, భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు ఆలయంలో ఇలాంటి పూజా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## సిపిఎం సత్తుపల్లి పట్టణకమిటీ ఆధ్వర్యంలోచాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ.

- చిట్యాల ఐలమ్మ జీవితం ఎందరికో ఆదర్శప్రాయం.




**సత్తుపల్లి సెప్టెంబర్ 26 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మొరంపొడి పాండురంగారావు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోరంపూడి పాండురంగారావు కొలిక పోగు సర్వేశ్వరరావు నాయకులు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని అన్నారు. భూస్వామ్య దోపిడీకి, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఐలమ్మ చూపిన పోరాట మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రావుల రాజబాబు, చప్పిడి భాస్కర్, సైదా వెంకటేశ్వరావు, రఫీ, జిలాని వెంకటేశ్వరావు మీరాజ్ రామకృష్ణ జిలాని రఫీ సంపత్ ప్రభాకర్ కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి:

- సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ.



**కారేపల్లి సెప్టెంబర్ 27 మీ వార్త ప్రతినిధి:** విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకుంటే ఉన్నత స్థానం పొందవచ్చని సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ టూరిజం డే సందర్భంగా ప్రిన్సిపల్ ఎన్ విజయ కుమారి పర్యవేక్షణలో కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను సింగరేణి సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రధానంగా కమ్యూనికేషన్ స్కిల్స్ అలవర్చుకోవడంతోపాటు పోటీ పరీక్షలకు తయారు కావాలన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యా ప్రమాణాలను మెరుగుపరచుకుంటేనే నేడు పోటీ యుగంలో విజేతలమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలో చేయూత పింఛన్ల పరిశీలన సర్పంచ్ ఉమా నరేష్.



**కారేపల్లి సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయతీ పరిధిలో చేయూత పింఛన్ల లబ్ధిదారుల పరిశీలన పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందుతుందని ఏ ఒక్కరు దళారులను ఆశ్రయించవద్దని లబ్ధిదారుడే నేరుగా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కి సమస్యలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విజయ్, జ్మీర బాలాజీ, భారతి, వీరన్న, కాసాని లక్ష్మీనారాయణ, కోయాల శీను, బట్టు నరసయ్య, బట్టు సంగయ్య, పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో పూర్తయిన డ్రైనేజీ నిర్మాణం ప్రారంభించిన సింగరేణి సర్పంచ్.



**కారేపల్లి సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండల కేంద్రంలో రూ.3 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన సైడ్ డ్రైనేజీ కాలువను శనివారం స్థానిక సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే కారేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో సుమారుగంట కోట్ల రూపాయలు నిధులతో సిసి రహదారి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ కాలువ నిర్మాణంతో వర్షపు నీరు,మురుగు నీరు సాఫీగా వెళ్లేందుకు అవకాశం ఏర్పడి స్థానికులకు ఇబ్బందులు తగ్గనున్నాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రాంబాబు,ఇమ్మడి తిరుపతిరావు,యాకూబ్, పెద్దమ్మ భాగ్యలక్ష్మి, తాజుద్దీన్,తొగర శ్రీను, విజయ్, అదేర్ల అంజయ్య, కాంట్రాక్టర్ గుగులోత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమరవాదిపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం.

- ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రకటనలు మానుకోవాలి.
- కొదుమూరి జగన్నాథం గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.




**ఖమ్మం సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణపై కొందరు వ్యక్తులు చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొదుమూరి జగన్నాథం గుప్తా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్య మహాసభ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు అమరవాది. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన అనంతరం సభ్యత్వాలను పెంచడం, లీగల్‌గా ఎదురైన ఇబ్బందులను పరిష్కరించడం, సంఘాన్ని పటిష్టం చేయడం వంటి అనేక అంశాల్లో అమరవాది లక్ష్మీ నారాయణ కృషి చేశారని తెలిపారు. ఆ సమయంలో ప్రభుత్వ సహకారంతో 5 ఎకరాల స్థలం సాధించడంలో కూడా విజయం సాధించారని పేర్కొన్నారు. సమాజ కార్యక్రమాల కోసం అమరవాది తన సొంత ఖర్చులతో, సొంత నిధులతో తిరుగుతున్నారని, ఎలాంటి అపచర్యలకు పాల్పడలేదని, నిధుల దుర్వినియోగం జరగలేదని స్పష్టం చేశారు. దొంగ లేదా డూప్లికేట్ సభ్యత్వాల పేరుతో నిరాధార ఆరోపణలు చేస్తూ ఆర్యవైశ్య సమాజంలో అపోహలు సృష్టించడం సరికాదని జగన్నాథం గుప్తా అన్నారు. ఆర్యవైశ్య ఆత్మీయ భవనం, తిరుమలలో తెలంగాణ భవనం, చింతల్‌బస్తీలోని భవనం రినోవేషన్ వంటి సమాజ అభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతల సహకారాన్ని పదవులతో ముడిపెట్టడం తగదన్నారు. పదవులను ఎవరూ డబ్బులు పెట్టి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, సభ్యత్వాల సేకరణపై కూడా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ద్వారా ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దని సూచించారు. ముఖ్యంగా, అమరవాది కార్యవర్గంలో గతంలో పనిచేసిన వారు ఇన్ని సంవత్సరాల పాటు ఎందుకు మౌనంగా ఉండి ఇప్పుడు మాత్రమే ఈ ఆరోపణలు చేస్తున్నారో సమాజానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. చింతల్‌బస్తీలోని భవనాన్ని తెలంగాణకు కేటాయించాలనే అంశంపై అమరవాది లక్ష్మీ నారాయణ పోరాటం చేశారని, ఉప్పల్ భగాయత్‌లో స్థలం కేటాయింపునకు సంబంధించి అప్పటి ప్రభుత్వ హయాంలో జీవో జారీ అయిందని తెలిపారు. సమాజ అభివృద్ధికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు ముందుకు సాగుతున్న సమయంలో రాజకీయ విమర్శలు, వ్యక్తిగత ఆరోపణలు చేయడం వల్ల సమాజానికే నష్టం జరుగుతుందని అన్నారు. కోర్టు ప్రక్రియకు అనుగుణంగా ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడినప్పుడు ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి లేదా ఇతర ప్రముఖులు హాజరైన సమాజ కార్యక్రమాలను కూడా రాజకీయ కోణంలో విమర్శించడం కంటే, వాటి ద్వారా ఆర్యవైశ్య సమాజానికి కలిగే ప్రయోజనాలను చూడాలని సూచించారు. ఆర్యవైశ్యులు ఎవరు ఏం చెప్పినా నమ్మే పరిస్థితిలో లేరని, ప్రతి విషయాన్ని ఆలోచించి, పరిశీలించి నిర్ణయం తీసుకునే సమాజం ఆర్యవైశ్య సమాజమని కొదుమూరి జగన్నాథం గుప్తా అన్నారు. 12 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమీ చేయలేదని చెప్పడం సబబు కాదని, తెలంగాణ ఏర్పడిన తర్వాత సభ్యత్వాల విస్తరణ, న్యాయపరమైన సమస్యల పరిష్కారం, సంఘ పటిష్టతతో పాటు భవిష్యత్ నిర్మాణాలకు పునాది వేసే కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. తిరిగి అధికారంలోకి రావాలనుకునే వారు ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి ఆర్యవైశ్యుల మనసులు గెలుచుకోవాలని సూచించారు. ఎన్నికలు మళ్లీ వస్తాయని, అప్పుడు తమ పనితీరును ప్రజల ముందు ఉంచి మద్దతు కోరవచ్చని, ఎవరిని ఎన్నుకోవాలో ఆర్యవైశ్య సమాజమే నిర్ణయిస్తుందని అన్నారు.

# సత్తుపల్లి ఉద్యోగులను సత్తుపల్లి నుండి హయ్యర్ రెఫరల్ హాస్పిటల్ కు పంపించాలి.

- సీ.ఎం.ఓ కిరణ్ రాజ్ ను కలిసిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్.

**సత్తుపల్లి సెప్టెంబర్ 26మీ వార్త అర్ సి:** స్థానిక కొత్తగూడెం పట్టణం సింగరేణి ప్రధాని ఆసుపత్రి కార్యాలయం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, పోగుల నాగేశ్వరరావు. సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని, డిస్పెన్సరీని ఆధునికరించాలని, డిస్పెన్సరీలో గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించాలని పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా సత్తుపల్లిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కుటుంబ సభ్యుల అత్యవసర వైద్య సేవ నిమిత్తం సత్తుపల్లి నుండి ఖమ్మం, హైదరాబాద్, విజయవాడ కార్పొరేట్ హయ్యర్ రిఫరల్ హాస్పిటల్స్ కి పంపించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.సింగరేణి సత్తుపల్లి ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు గతంలో ఉన్న విధంగా ఉద్యోగులను సత్తుపల్లి నుంచి హయ్యర్ రెఫరల్ హాస్పిటల్స్‌కు పంపే ప్రక్రియను తిరిగి


SINGARENI COAL MINES LABOUR UNION (INTUC)

C.THYAGARAJAN

T.KRANTHI KUMAR

Copy to...

- Dy.CMO

Rajiv Karmik Bhavan Opp.Head Post Office Kothagudem Bhadradri Kothagudem Dist. 507 101

పునరుద్ధరించాలని ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్ కోరారు. గతంలో ఉద్యోగులను సత్తుపల్లి నుంచే



హయ్యర్ రెఫరల్ హాస్పిటల్స్‌కు పంపించారని తెలియజేశారు. సత్తుపల్లి నుండి ఉద్యోగులను హైయర్ రిఫరల్ హాస్పిటల్ కు పంపించుటకు సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ సానుకూలంగా స్పందించి సింగరేణి సంస్థ ఉన్నత స్థాయి అధికారులతో చర్చించి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగుల అత్యవసర వైద్య సేవలను నిమిత్తం పునరుద్ధరించాలని కోరారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం.

- బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా 131వ జయంతి వేడుకలు.

**చర్ల సెప్టెంబర్ 26: మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకొని చర్ల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబులు, స్థానిక భూస్వామ్య దొరల అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన తెలంగాణ వీరవనిత అని కొనియాడారు. 1895 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం కిష్టాపురంలో జన్మించిన ఐలమ్మ, విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి వంటి భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా తన భూమి హక్కుల కోసం సాగించిన పోరాటం చారిత్రాత్మకమన్నారు. భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటంలో చాకలి ఐలమ్మ ఆత్మగౌరవానికి, తిరుగుబాటుకు ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆమె ధైర్యసాహసాలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.డి. అజీజ్, ఎడ్ల రామదాసు, కాకి అనిల్, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, తడికల బుల్లబ్బాయి, మండల యువజన అధ్యక్ష, కార్యదర్శులు అంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, వేములవాడ కృష్ణ, అంకాల శ్రీను, గంధం రాజు, రజక సంఘం నాయకులు రేగళ్ల సుధాకర్, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద ప్రవాహంలో చిక్కుకున్న వ్యవసాయ కూలీలు.

- అప్రమత్తమైన రెవెన్యూ, పోలీస్ శాఖలు.. స్థానిక యువత సహకారంతో సహాయక చర్యలు.

**చర్ల సెప్టెంబర్ 26 మీ వార్తా ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వీరాపురం సమీపంలోని గోదావరిలో వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో ఇసుకపాయకు వెళ్లిన కొందరు వ్యవసాయ కూలీలు వరద నీటి మధ్యలో చిక్కుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. గోదావరి నీటిమట్టం పెరగడంతో కూలీలు తిరిగి ఒడ్డుకు చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు వెంటనే అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహకారంతో





పరిస్థితిని పరిశీలిస్తూ చిక్కుకున్న వ్యవసాయ కూలీలను సురక్షితంగా ఒడ్డుకు తీసుకువచ్చేందుకు సహాయక చర్యలు చేపట్టారు.

ఈ సహాయక చర్యల్లో చర్ల తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ శాఖకు చెందిన సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డితో పాటు స్థానిక యువత పాల్గొన్నారు. గోదావరి ప్రవాహం ఉధృతంగా ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి కూలీల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టారు. గోదావరి నీటిమట్టం పెరుగుతున్న సమయంలో ప్రజలు నదీ పరివాహక ప్రాంతాలు, ఇసుకపాయలు, లోతట్టు ప్రాంతాల వైపు వెళ్లవద్దని అధికారులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.

- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**దమ్మపేట సెప్టెంబర్ 26 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాన్ బీభత్సానికి తీవ్రంగా దెబ్బతిన్న వరి మొక్కజొన్న పత్తి పంటలు మామిడి జీడి మామిడి పామాయిల్ తోటలు పూర్తిగా దెబ్బతిని రైతులకు తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన రైతు సంఘానికి అన్ని విధాల ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణకి గండుగలపల్లి క్యాంప్ ఆఫీసులో మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం విలేకరుల సమావేశంలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు తుఫాన్ బీభత్సానికి జిల్లాలోని అన్ని మండలాలలో పంటలు దెబ్బతిన్నవని ప్రధానంగా దమ్మపేట మండలంలో జగ్గారం గురవాయిగూడెం తదితర గ్రామాలలో మామిడి జీడి మామిడి పామ్ ఆయిల్ తోటలు తీవ్రంగా దెబ్బతిన్నవని అన్నారు. అసలే రైతాంగం ఈ సంవత్సరం ఎల్ ని నో ప్రభావంవలన అనేక సమస్యలతో పంటల సాగు చేశారని పంటలు చేతికి వస్తాయా రావా అనే సమయంలో దీనితోపాటు ఈ వర్షాల వలన మరి రైతాంగానికి తీవ్రమైన ఇబ్బందులు వచ్చినయని అన్నారు. పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని ప్రభుత్వం వారికి నష్టపరిహారం ఇచ్చి అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లు వంతెనలు కరెంట్ సమస్యలను అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.
నియోజకవర్గంలో అనేకమంది నిరుపేదలు నివసిస్తున్నారని వారికి ఉండటానికి ఇండ్లు లేక ఇండ్లు కట్టుకునేందుకు స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతూ కిరాయి ఇండ్లలో ఉంటున్నారని పనులు దొరికిన సమయంలో ఇంటికిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటి నిరుపేదలకు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేసిన వారి నుండి ప్రభుత్వ వెంటనే స్వాధీనం చేసుకొని వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా జిల్లాలో పోడు నరుక్కొని వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న గిరిజన, గిరిజనేతర పేదలకు గత ప్రభుత్వం కొంతమందికే పట్టాలు ఇవ్వడం జరిగింది ఇంకా అనేకమంది పోడు సాగుదారులకు పట్టాలు రాకపోవడంతో వారిని అటవీ అధికారులు వ్యవసాయం



చేసుకొనీకుండా దాడులు నిర్వహిస్తూ కేసులు పెడుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పోడుభూమి సాగు చేసుకుంటున్న గిరిజన గిరిజనేతర పేదలకు పట్టనివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, బండి ఆదినారాయణ, కేసరి వెంకటేష్, లింగాలపల్లి గ్రామ సర్పంచ్ వూకే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ సేవలు విశ్వజనీనం సమాజానికే ఆదర్శం: ఎమ్మెల్యే జారె.





**అశ్వరావుపేట సెప్టెంబర్ 26 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా అశ్వారావుపేట రింగ్ రోడ్ సెంటర్‌లో ఘనంగా విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట పటిమ ఆమె సేవలు కేవలం ఒక వర్గానికి లేదా ఒక కులానికి మాత్రమే పరిమితం కాదని ఆమె సమాజం మొత్తానికి ఆదర్శప్రాయురాలని కొనియాడారు. మండల రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రసంచించారు నాటి నిరంకుశ పాలనకు భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తన భూమి కోసం హక్కుల కోసం ఆమె చేసిన వీరోచిత పోరాటమే నేడు సామాన్య ప్రజలందరూ ఆత్మగౌరవంతో జీవించడానికి వ్యవసాయం చేసుకోవడానికి అనువైన భూములను పొందడానికి మూలకారణమైందని ఆయన గుర్తుచేశారు. ఆమె ఆశయాలు త్యాగం చిరస్మరణీయమని అన్నారు ఆమె వీరత్వానికి సమాజానికి చేసిన సేవలకు దక్కిన గౌరవంగానే నేడు హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక మహిళా విశ్వవిద్యాలయానికి (ఉమెన్స్ యూనివర్సిటీ) చాకలి ఐలమ్మ పేరును ప్రభుత్వం కొనసాగిస్తోందని సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. రజకుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ , మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం ,సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె పుల్లయ్య ,తుమ్మ రాంబాబు , మున్సిపాలిటీ కౌన్సెలరు, జిల్లా మండల స్థాయి ముఖ్య నాయకులు వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో భారీ దొంగతనం.

- సుమారు 40 లక్షలకు పైగా మాయం
- 16 తులాల బంగారం కిలో వెండి నగదు ఎత్తుకెళ్లిన దుండగులు.
- క్లూస్ టీం పరిశీలన వరుస దొంగతనాలతో భయాందోళన చెందుతున్న గ్రామస్తులు.

**కారేపల్లి సెప్టెంబర్ 27 మీ వార్త ప్రతినిధి:** ఇంట్లో ఎవరూ లేరని గుర్తించిన దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి సుమారు 40 లక్షల రూపాయల బంగారం వెండి నగదు దొంగలు ఎత్తుకెళ్లిన సంఘటన సింగరేణి మండలం సీతారాంపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఇటీవల కాలంలో సీతారాంపురం గ్రామ పరిధిలో వరుసగా సుమారు 10 కి పైగా దొంగతనాలు జరిగాయని వాటిని నియంత్రించడంలో సరైన చర్యలు తీసుకోకపోవడంతో వరుస దొంగతనాలకు అవకాశం కల్పించినట్టు అవుతుందని స్థానికులు తెలిపారు. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఉప్పునూరి వెంకట్ రెడ్డి ఇంట్లో ఎవరి లేని సమయం తెలుసుకొని దొంగలు ఇంటి తలుపులు పగలగొట్టి కబోర్డ్ లో ఉన్న 16 తులాల బంగారం



కిలోకి పైగా వెండి వస్తువులు నగదు దోచుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న క్లూస్ టీం సంఘటన స్థలానికి వచ్చి వేలిముద్రల సేకరించిన తో పాటు పరిసరాలను పరిశీలించారు. ఇంటి యజమాని వెంకట్ రెడ్డి నాలుగు రోజుల క్రితం 24 గంటల కడుపునొప్పి రావడంత ఖమ్మంలో వైద్య చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు కూడా ఆస్పత్రిలోనే ఉన్న క్రమంలో శుక్రవారం రాత్రి దొంగలు భారీ దొంగతనానికి పథకం వేసినట్లు తెలుస్తుంది. ఇంటి



ప్రక్కనే వెల్డింగ్ రాడ్ తో గల నిచ్చెన సహకారంతో ఇంటి పైకి వెళ్లి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తుంది. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూస్తే సరికి గదిలో తలుపు పగలు కొట్టడంతో పాటు సామాన్లు చెల్లాచెదురుగా వదవేసి ఉండటం గమనించారు. దీనికి సంబంధించి కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం కారేపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య బృందం సమష్టి కృషి ఒకే రోజులో 8 ప్రసవాలతో పెరిగిన ప్రజల నమ్మకం.

**చర్ల సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** మారుమూల ప్రాంతమైన చర్లలో ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ ప్రభుత్వ వైద్య బృందం 24 గంటల ప్రసూతి సేవలను కొనసాగిస్తోంది. చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో కేవలం 24 గంటల్లో 8 ప్రసవాలు నిర్వహించగా, అందులో 4 సాధారణ ప్రసవాలు, 4 సిజేరియన్ ఆపరేషన్లు ఉన్నాయి. గతంలో ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది కొరత ప్రధాన సమస్యగా ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నియామక చర్యల్లో భాగంగా ఇటీవల అవసరమైన మేరకు నర్సింగ్ సిబ్బందిని నియమించింది. వైద్యుల పోస్టులు భర్తీ చేసినప్పటికీ, మారుమూల ప్రాంతం కావడంతో పలువురు విధుల్లో చేరలేదు. ప్రస్తుతం ఒక శిశు వైద్య నిపుణుడు మాత్రమే విధుల్లో చేరారు. జిల్లా కలెక్టర్ అంకిత్ సహకారంతో అవసరమైన మందులు, వైద్య సామగ్రి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో చర్లలో 24 గంటల వైద్య సేవలు కొనసాగుతున్నాయి. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు పర్యవేక్షణతో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో సేవలందిస్తున్నారు. చర్ల ప్రాంతంలో ప్రసూతి సేవలు అందించేందుకు వైద్యులు ప్రతిరోజూ సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణిస్తున్నారు. రహదారి ఇబ్బందులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ వైద్య సేవలకు అంతరాయం కలగకుండా



విధులు నిర్వహిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ ప్రసూతి సేవలను నిరంతరాయంగా కొనసాగించారు.

# జి వో 76 ప్రకారం రామావరానికి పట్టాలు ఇవ్వాలి.

- రామవరం ప్రజల దశబ్దాల సమస్య పరిష్కరించాలి.
- ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే. ఫహీమ్ దాదా.

**కొత్తగూడెం సెప్టెంబర్ 26 మీ వార్త ఆర్ సి:** కొత్తగూడెం సింగరేణి ప్రాంతనైనా రామవరం ప్రజల సొంత ఇంట్టి చిరకాళిక కోరిక జి వో 76 ప్రకారం సింగరేణి ప్రాంతంలో స్థలాలకు పట్టాలు ఇచ్చి తీర్చాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ,ఫహీమ్ దాదా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు రామవరంలో ఏర్పాటు చేసిన ఎఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ కే ఫహీమ్ మాట్లాడుతూ.. దశబ్దాలుగా రామవరం ప్రజలు సొంతింటి కల సమస్య పరిష్కరించాలని,అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సింగరేణి ప్రాంతాలైన పెద్దపల్లి, భూపాలపల్లి, మంచిర్యాల, భద్రాద్రికొత్తగూడెం స్థలాలకి జివో 76 ప్రకారం పట్టాలు ఇస్తామని తెలపడం జరిగిందని, అందులో రామావరాన్ని పొందుపరిచి దశబ్దాల ప్రజల సమస్య పరిష్కరించాలని అయన కోరారు, 2004 కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లు కట్టుకునే అవకాశం కలిపించిందని, అదే తరహాలో మరల రామవరం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు లు కట్టుకునే అవకాశం ఇవ్వాలని, అదేవిదంగా ఇల్లులకు పట్టాలు ఇవ్వాలని, సొంత స్థలంలో ఇల్లు కట్టుకునే అవకాశం జి వో 76 ద్వారా కలిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే .ఖయ్యుమ్, ఉపాధ్యక్షులు భూపేష్, జావీద్, రసూల్, ఖమల్, కొయ్యడ రవి, బాబా, రామకృష్ణ, విజయ్ కాంత్, దాసరి శివ, శ్రీకాంత్, బన్ను, చిన్ను తదితరులు పాల్గొన్నారు.



# కోతుల సమస్యను పరిష్కరించడమే కార్పొరేషన్ ధ్యేయం.

- మేయర్ మూడ్ గణేష్.

**కొత్తగూడెం సెప్టెంబర్ 26 మీ వార్త ఆర్ సి:** కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా మున్సిపల్ కార్పొరేషన్ పనిచేస్తుందని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ తెలిపారు. శనివారం కార్పొరేషన్ వ్యాప్తంగా 60 డివిజన్లో కోతుల సమస్య ఉన్న ప్రాంతాలలో కోతులు పట్టించేందుకు కోతులు పట్టే వారిని పిలిపించడం జరిగిందని తెలిపారు. దాన్లో భాగంగా ఈరోజు రామవరం 16వ డివిజన్లోని అంబేద్కర్ చమల్లో కోతుల బోనులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దానిలో భాగంగా కోతులు పడే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు ఆదేశాల మేరకు కొత్తగూడెం కార్పొరేషన్ వ్యాప్తంగా కోతుల సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చాలామంది వ్యక్తులపై కోతులు దాడి చేయడం జరిగిందని, కార్పొరేటర్ల విజ్ఞప్తి, ప్రజల విజ్ఞప్తి మేరకు సమస్య పరిష్కారమే ధ్యేయంగా కార్పొరేషన్ పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, చారి, జవాన్, లక్ష్మణ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోరాట జ్యోతి వీరనారి చాకలి ఐలమ్మ.



- మేకల మల్లి బాబు యాదవ్.

**కామేపల్లి సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఝాన్సీ లక్ష్మీబాయి పోరాటం చేస్తే తెలంగాణ కోసం వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య లాంటి వారు చేసిన అసాధారణ పోరాట ఫలితంగానే నేడు మనం తెలంగాణ ఫలితాలు అనుభవిస్తున్నామని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ 131వ, జయంతి సందర్భంగా బీసీ కులాల ప్రతినిధుల సమక్షంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి శుక్రవారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ నిజాం నిరంకుశ పరిపాలనలో గ్రామాలలో దొరలు భూస్వాములు దేశముఖ్ లు ప్రజలను, మహిళలను బానిసలుగా చేసి వెట్టి చాకిరి పేరుతో ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ, రైతుల భూములను అక్రమంగా లాక్కొని, ఉచితంగా పనులు చేయించు కుంటున్న ఆ రోజులలో అందరూ భయపడి ఊరుకున్నారు. కానీ తనకున్న 4ఎకరాల భూమిని ఇవ్వనని చావనైన చస్తాను గాని భూమి ఇవ్వనని, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొరల అహంకారానికి వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలబడి పోరాటం చేసిన చాకలి ఐలమ్మకు మద్దతుగా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీల సహకారంతో తిరుగుబాటు చేశారు.ఐలమ్మకు చదువు లేకపోయినా ఆత్మ గౌరవం కోసం పోరాటం చేసింది. భూమి మనది, శ్రమ మనది, పంటమన్నది. అనుభవించేది పాలించేది దొరలా అని ప్రశ్నించే మొదటి గొంతుక అయింది చాకలి ఐలమ్మ అని కొనియాడారు. సమాజంలో జరిగే ప్రతి అన్యాయానికి ఒక మహిళగా ఆమె ఒక్కతే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ముదిరాజ్ సంఘం మండల నాయకులు శీలం పుల్లయ్య, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, వడ్డెర సంఘం నాయకులు తురక బిక్షం, ఓబీసీ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, చింతలపెద్ద వెంకయ్య,బాధావత్ నాగరాజు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబడిపూడి సునీల్ కు డాక్టరేట్.

**కామేపల్లి సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అంబడిపూడి సునీల్ డాక్టరేట్ ( పీహెచ్డీ ) పట్టా అందుకున్నారు. ఖమ్మం జిల్లా మధిర మండల వాసి అంబటిపూడి జార్జి కుమారుడు సునీల్ ప్రస్తుతం కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా జేఎన్టీయూ పాలేరు లో విధులు నిర్వర్తిస్తున్నారు.



ఎక్స్‌పెరిమెంటల్ ఇన్వెస్టిగేషన్ ఆన్ సెల్ఫ్-హీలింగ్ బిహేవియర్, మెకానికల్ ప్రాపర్టీస్ అండ్ ట్రైబలాజికల్ బిహేవియర్ ఆఫ్ ఏఎల్ 2024 అలాయ్ విత్ పిబిఎస్ఎన్ అండ్ ఎన్ ఐ టి ఐ పార్టికల్స్' అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు.సీబీఐటీ (ఏ ) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎన్.వి. శ్రీనివాసులు, ప్రొఫెసరు, సిబిఐటీ , హైదరాబాద్ వారి పర్యవేక్షణలో (గైడ్), ఓయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు సహ-పర్యవేక్షకులుగా (కో-సూపర్వైజర్) వ్యవహరించగా ఆయన ఈ పరిశోధనను పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల శాఖ ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది.

## వీబీజీ రాంజీ లో పనులు గుర్తించండి.

- కామేపల్లి ఎంపీడీవో ధరావత్ సోంలాల్.

**కామేపల్లి సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:**

వీబీజీ రాంజీ పథకం లో భాగంగా ప్రణాళిక బద్ధంగా కొత్త పనులను గుర్తించాలని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ కోరారు. కామేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో కొత్త పనుల గుర్తింపు పై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్





అసిస్టెంట్ లకు ఎంపీడీవో పలు సూచనలు చేశారు. ప్రణాళిక బద్ధంగా సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ ఆధారంగా పనులను గుర్తించాలని కోరారు. అందుకు సంబంధించిన నివేదికలను రూపొందించి అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్ ల అధ్యక్షతన నిర్వహించే గ్రామ సభలో నివేదికను చదివి గ్రామస్తులకు వివరించాలని కోరారు. అందుకు సంబంధించి తీర్మానాలను కూడా సభలో చేయాలని కోరారు.పథకంపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. చేపట్టబోవు పనులను కూడా వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎం పి ఓ వి వి ఎస్ శాస్త్రి, ఏపీవో అద్దంకి శ్రీరాణి,ఈసీ దామాల వెంకటేశ్వర్లు, పి ఆర్ ఏ ఈ వేములపల్లి కేశవులు, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్, బావ్ సింగ్, సుప్రియ, కుమార్, మండల పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరీ, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వీరనారి ఐలమ్మపోరాటం

**మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని**

**హుజురాబాద్ :** తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని, పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్దగల ఐలమ్మ విగ్రహం వద్ద శనివారం వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమానతలు, పెత్తందారీ దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. భూమి, కూలి, ఆత్మగౌరవం కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమన్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలొగ్గకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనమన్నారు. ప్రజలపై పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐలమ్మ నిలబడటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రజల్లో చైతన్యం పెరగడానికి దోహదపడిందన్నారు. తనకు ఎదురైన అన్యాయాన్ని వ్యక్తిగత సమస్యగా కాకుండా సామాన్య ప్రజల హక్కుల సమస్యగా భావించి పోరాడిన ఆమె జీవితం సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. మహిళలు కూడా సమాజంలో అన్యాయాన్ని ప్రశ్నించగలరని, హక్కుల కోసం పోరాడగలరని ఐలమ్మ తన జీవితంతో చాటిచెప్పారని పేర్కొన్నారు.ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, మహిళల ఆత్మగౌరవం, పేదల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. కిషన్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రాజపల్లి సర్పంచ్ కట్టుకూరి మల్లారెడ్డి, కౌన్సిలర్లు భారతి, పుణ్యలత, సొల్లు సునీత, మొగిలి, సమ్మయ్య, బండ సింధుజ, బండ నరేష్, శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, రజక సంఘం నాయకుడు కొలిపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత, రామారపు రాధ, భూలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కోయల్కర్ బాలాజీ, ఉప్పు శ్రీనివాస్, సుంకరి రాజమౌళి మున్సిపల్ జవాన్ ప్రతాపరాజు, కొలిపాక రమేష్, రామారావు లక్ష్మణ్‌తో పాటు రజక సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక:**

**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని:** తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్, అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పెత్తందార్ల దురాగతాలకు, నాటి నిరంకుశ రజాకార్లు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ మొక్కవోని ధైర్యంతో పోరాడిన తీరు అందరికీ ఆదర్శనీయమని అన్నారు.ఆమె సాగించిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు.మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని,ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీ అన్నారు.

# సామిల్ మిల్లులపై దుష్ప్రచారం మానుకోవాలి.

- టింబర్ డిపోలు దశాబ్దాల కాలంగా జీవనోపాధి కొనసాగిస్తున్నాయి.
- విలేకరుల సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్.

**ఖమ్మం సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** సామిల్ మిల్లులపై కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని, అనేక దశాబ్ద కాలంగా జిల్లా ప్రజలకు సామిల్ యాజమాన్యం తమ సేవలను అందిస్తున్నారని, అటువంటి వారిపై భౌతిక దాడులు చేస్తామని బెదిరింపులకు దిగటం తక్షణమే మానుకోవాలని చాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కురివెళ్ల ప్రవీణ్ కుమార్ అన్నారు.ఖమ్మం గాంధీ చౌక్ లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కురివెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సోము నరసింహారావు, మాజీ అధ్యక్షులు కొప్పు నరేష్ కుమార్, చిన్ని కృష్ణారావులు మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్ ప్రాంతాలలో గత అనేక దశాబ్దాలుగా సామిల్ టింబర్ డిపోలు కొనసాగుతున్నాయని, జిల్లా ప్రజలకు ఎటువంటి అవసరం వచ్చిన వారి అవసరాలకు అనుగుణంగా కలపను వస్తువులగా తయారు చేసి అందించే చిన్నపాటి వ్యాపారస్తులపై కావాలని కొంతమంది దుమ్ము, ధూళి పడుతుందని సాకుగా చూపి వ్యక్తిగత దూషణలకు దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై త్వరలో జిల్లాకు చెందిన మంత్రులను, ప్రజాప్రతినిధులను, పోలీస్ అధికారులను కలుస్తామని తెలిపారు. సామిల్ వ్యాపారులకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని, నిర్మాణం చేసేటప్పుడు ఆ ప్రాంతంలో నివాసాలు లేవని, ప్రస్తుతం నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని కొందరు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాటిని తక్షణమే మానుకోవాలని లేని పక్షములో చట్టపరమైన



చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ విలేఖర్ల సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు బత్తిని నరసింహారావు, సహాయ కార్యదర్శి బాదే రమేష్, కోశాధికారి తల్లాడ రమేష్, సెంట్రల్ ఈసీ మెంబర్స్ రాయపూడి రవి, వీ హరీష్, ఎస్ శేషగిరిరావు, పొట్ల రామనాథం, జి వై నరేష్ రవి, సామిల్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డివైన శ్రీనివాసరావు, ఈసీ నెంబర్ తొండల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పామ్ యిల్ ట్యాంకర్ లో ఆయిల్ గోల్ మాల్.

- నలుగురు నిందితుల అరెస్ట్.
- టౌన్ ఏసిపి రమణమూర్తి.

**ఖమ్మం సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** ఓ పామ్ ఆయిల్ కంపెనీలో కొందరు ట్యాంకర్ డ్రైవర్లు సిబ్బంది ఆయిల్ ట్యాంకర్ తూకంలో మోసానికి పాల్పడుతూ పామాయిల్ ను బయట ఇతర వ్యక్తులకు అమ్మకాలు సాగిస్తున్నారని ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలి పోలీసులు శనివారం నలుగురు నిందితులను అరెస్ట్ చేసారు. ఆ వివరాలను ఖమ్మం ఏసిపి ఎస్ వి రమణ మూర్తి ఖానాపురం హవేలీ స్టేషన్ సీఐ భాను ప్రకాష్ తో కలిసి విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీతానగరం లో గల గోద్రెజ్ ఆగ్రోటెక్ లిమిటెడ్ కంపెనీ ఆర్ బి డి పామ్ ఆయిల్ ప్రతిరోజు పామాయిల్ ట్యాంకర్లను హైదరాబాదులోని కాటేదాన్ జగన్ ఇండస్ట్రీస్ కు రవాణా చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ కుట్రజేసి ఇతరులతో కలిసి సరుకును మళ్ళించి అక్రమంగా విక్రయించడం ద్వారా కంపెనీకి ఆర్థిక నష్టం కలిగించాడని పోలీసులకు ఫిర్యాదు రావడంతో దర్యాప్తు చేపట్టారు.మొదట తూకం సమయంలో ట్యాంకర్ లో నింపిన వాటర్ క్యాన్లు, రాళ్లు పెట్టి టాంకర్ బరువు పెంచి చూపించడం, అనంతరం ఆయిల్ నింపే ముందు వాటిని తొలగించి, రవాణా సమయంలో టాంకర్ వ్యాల్వ్యా ను మేనేజ్ చేసి ఆయిల్ ఇతరులకు విక్రయించేవారు. ఈ క్రమంలో ఈ నెల 22 వ తేదీ రాత్రి ఖమ్మం నగర శివారులో ట్యాంకర్ నుండి ఆయిల్ 31 కేంద్రంలో నింపి కోదాడకు చెందిన వ్యాపారి నిందితులకు ఫోన్పే ద్వారా నగదు చెల్లించడంతో అదుపులోకి తీసుకుని విచారించడంతో విషయం వెలుగు చూసిందని టౌన్ ఏసిపి రమణమూర్తి తెలిపారు. ఈ కేసులో గోద్రెజ్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ మేనేజర్ వకలపూడి రామచంద్ర రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్యాంకర్ యజమాని డ్రైవర్ అయిన షేక్ కమురుద్దీన్, కోదాడకు చెందిన ఆయిల్ వ్యాపారి చిద్దెల కనకయ్య, ఆటో యజమాని, డ్రైవర్ అయిన బత్తిని గోపీనాథ్, ఉద్యోగి అయిన దారా శ్రీనివాసరావు లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు పరారీలో



ఉన్నట్లు పేర్కొన్నారు. వీరందరూ గత రెండేళ్లుగా గోద్రెజ్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ నుంచి అక్రమ తూకం మోసంతో ట్యాంకర్లలో అధిక మొత్తంలో పామాయిల్ ఆయిల్ నింపుకొని అక్రమంగా బయట ఇతర వ్యాపారస్తులకు అమ్ముతున్నట్లు తద్వారా లబ్ధి పొందుతున్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు. ఈ కేసులో ఒక ఆయిల్ ట్యాంకర్ ను, ఒక ఆటోను, 31 ఆయిల్ క్యాన్లను, 4 మొబైల్ ఫోన్లను 1000 నగదును సీజ్ చేసినట్లు ఏసిపి రమణమూర్తి పేర్కొన్నారు.

# కామేపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.

- వర్షాలు లేక వరి పంట వేయని రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి.
- తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ.

**కామేపల్లి సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.ఎల్ నినో ప్రభావం తో వర్షాలు లేక వరి పంట సాగు చేయని రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.శనివారం కామే పల్లి మండల పరిధిలోని జాస్తిపల్లి, లింగాల, కొండాయిగూడెం, మద్దులపల్లి,ఊట్కూరు, పింజ రమదుగు,గోవింద్రాల, పొన్నెకల్లు,కామేపల్లి తదితర గ్రామాలలో వరి



వర్షాధారం లేకపోవడం వలన వరి నాట్లు వెయ్యని రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సకాలంలో సరైన వర్షాలు లేక వరి పంటను సాగు చేయక రైతులు అనేక ఇబ్బందులు



పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బాదావత్ శ్రీను, కిలారి కృష్ణయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, కొండేటి గోపి, బావు సింగ్, కిలారి వెంకటేశ్వర్లు, రాంజీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే భావిభారత పౌరులు.





- ఖమ్మం కొత్తగుడెం ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ సోమిరెడ్డి.
- వైభవంగా శ్రీ చైతన్య కళాశాలల సాంస్కృతిక ఉత్సవం.

**ఖమ్మం సెప్టెంబర్ 26 మీ వార్త ప్రతినిధి:** ఇంటర్ విద్య అనేది అత్యంత కీలకం అని, చేసే ప్రతి పనిని ఆత్మ విశ్వాసంతో చేస్తే సాధారణ విద్యర్థులు సైతం అసాధరణ లక్ష్యలను సాధించగలరు అని దీనికి శ్రీ చైతన్య విద్యాసంస్థలే నిదర్శనం అని ఖమ్మం కొత్తగుడెం ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ సోమిరెడ్డి అన్నారు.ఖమ్మం నగరంలోని ఇల్లెందు రోడ్ లోని హరిత గార్డెన్ లో శనివారం శ్రీచైతన్య జూనియర్ కళాశాల సాంస్కృతిక ఉత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం కొత్తగుడెం ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ సోమిరెడ్డి మాట్లాడారు.

పట్టుదల, నమ్మకం, క్రమశిక్షణ, సాధన ఉంటే అత్యంత ప్రతిభ పాటవాలు కలిగిన విద్యార్థుల కంటే సాధరణ విద్యార్థులే విజయలు సాధించగలరని అన్నారు.విద్యా సంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మట్లాడుతూ కెవలం 135 మంది విద్యార్థులతో ఒకేఒక్క క్యాంపస్ తో ప్రారంభమైన శ్రీ చైతన్య జూనియర్ కళశాల నేడు శాఖోపశాఖలుగా విస్తరించిందన్నారు. పోటీ పరీక్షలలో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించి విద్యార్థులలో మానసిక ఉత్సాహంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుటకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్స్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు రాష్ట్ర, దేశ, విదేశాలలో వివిధ స్థాయిలలో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు.ఈ కార్యక్రమానికి చాప సత్యనారయణ ప్రసాద్, గురుదక్షణ ఫౌండేషన్, నాగేశ్వరరావు రిటైర్డ్ లెక్చరర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ డా. బి. సాయిగీతిక, డాక్టర్ రావుతేజ్ డి.జి.యం. చేతన్ మాధుర్ ఎ.జి.యంలు సి.హెచ్. బ్రహ్మం, జి. గోపాలక్రిష్ణ, జి. ప్రకాష్, డీన్స్ వంశీ, డి. శ్రీనివాస్ రావు, కృష్ణ, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.